## టేబుల్ టెన్నిస్‌లో

# జిల్లా కీర్తిని చాటండి



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ శిక్షణా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సందర్శించారు. ఈ సందర్భంగా టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా విద్యార్థులు ఎంతమంది శిక్షణకు వచ్చేది, వారిలో నైపుణ్యం, ఇప్పటి వరకూ ఏ ఏ టోర్నమెంటులలో పాల్గొన్నది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కోచ్‌తో టేబుల్ టెన్నిస్ ఆడిన అనంతరం కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లాలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉందనీ, ప్రస్తుతం ఉన్న ట్రెండింగ్ గేమ్‌లలో టీటీ కూడా ఒకటని అన్నారు. టెన్నిస్ కోచ్ సాంబమూర్తి శిక్షణలో విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లోని మెలకువలు నేర్చుకుని తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. జిల్లా తరపున టోర్నమెంటులలో పాల్గొని జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టేబుల్ టెన్నిస్ ఆడిన విధానం చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.





## బీఆర్ఎస్ బహిరంగ సభ

# విజయవంతం పట్ల హర్షం



**ఖమ్మం, కెరటం న్యూస్**

నలుగురు ముఖ్యమంత్రులతో, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఖమ్మం గుమ్మాన బిఆర్ఎస్ బహిరంగ సభ విజయ వంతం చేసినందుకు గాను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్‌ను బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిశా నిర్దేశం ప్రకారం బహిరంగ సభ ఇన్చార్జ్‌గా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సూచనలు సలహాల మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు నియోజకవర్గ శాసనసభ్యులు, మరియు ఇన్చార్జిలను సమన్వయ పరుస్తూ, బహిరంగ సభ విజయవంతం చేసిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్‌ని యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో పూల బొకేలు అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సికృష్ణ, యువజన విభాగం ఖమ్మం నగర ఉపాధ్యక్షులు బలుసు మురళీకృష్ణ, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కమర్తపు మురళి, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులే

# నిజమైన ప్రజాసేవకులు





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజాసేవకులని, ఇంటిదగ్గర తక్షణ వైద్య సదుపాయం వారి వల్లే మనకు లభిస్తుందని వనజీవి రామయ్య తెలిపారు. గురువారం ఎస్సార్ కన్వర్షన్ హాల్లో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం 9వ వార్షికోత్సవ సమావేశం సంఘం అధ్యక్షులు షేక్ హసన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వనజీవి రామయ్య తో పాటు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. తొలుత వనజీవి రామయ్య, అఫ్జల్ హసన్, తుంబురు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదరికం అనుభవిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామీణ వైద్యుల హక్కులు న్యాయపరమైన పని వాటిని నెరవేర్చాల్సిందేనని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీసు ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఏ ప్రభుత్వమైనా గ్రామీణ వైద్యుల న్యాయపరమైన హక్కుల ను కాపాడాలని కోరారు. తమ మద్దతు తెలంగాణ మైనార్టీ గ్రామీణ సంఘంకు ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ పేద ప్రజలకు నిజమైన వైద్యం పరంగా సేవలందిస్తున్నది గ్రామీణ వైద్యులే అని తెలిపారు. తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘంకు తమ మద్దతు ఉంటుందన్నారు. వనజీవి రామయ్య, తుంబురు దయాకర్ రెడ్డి, అఫ్జల్ హసన్ తమ ప్రసంగంలో సంఘం వ్యవస్థాపకులు షేక్.నజీరుద్దీన్ సంఘం బలోపేతంపై చేసిన కృషిని ప్రశంసిస్తూ, అభినందనలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశం సందర్భంగా హాజరైన పలువురు ప్రముఖ డాక్టర్లను, ముఖ్య అతిథులను తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్ బాబు, ఎండి.అన్వర్, వై.ప్రసాదరావు, వీరేందర్ చెట్టె, నైమా సుల్తానా, ఓమిని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, క్యూర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వై పాషా, అభయ హాస్పిటల్ సిఇఓ కరీమ్, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్(నేరడ), జిల్లా అధ్యక్షులు షేక్ హసన్, జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ జానిమియా, జిల్లా కోశాధికారి, షేక్ బాబుసాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసీం, షేక్ చాంద్ పాషా, జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ ఆషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మహ్మద్ సాహెబ్, ప్రచార కార్యదర్శులు షేక్ అమీర్, షేక్ షమి, షేక్ జాని (శ్రీరాంగిరి), కార్యదర్శులు షేక్ అబ్జల్, షేక్ మస్తాన్ పాషా, డివిజన్ అధ్యక్షులు షేక్ జానిమియా (మధిర), షేక్ రంజాన్ పాషా (పాలేరు), షేక్ మౌలానా (భద్రాచలం), షేక్ అఖిల్ అహ్మద్ (ఇల్లందు), షేక్ పాషా (ఇల్లందు), షేక్ అజిముద్దీన్ (కొత్తగూడెం), జిల్లా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు షేక్ అహ్మద్పాషా, షేక్ వలి (సత్తుపల్లి), షేక్ షాజహాన్ షేక్ నబి, షేక్ మన్సూర్ అలి, మహిమూద్ (గుండాల), షేక్ బాజీ, షేక్ రబ్బాని, షేక్ అలీ, షేక్ నబీ, ఇషాక్ పాషా పాల్గొన్నారు .

